జిల్లా దవాఖానలో రికార్డు స్థాయిలో ప్రసవాలు

కొండాపూర్, నవంబర్ 12: కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా దవాఖానలో రికార్డు స్థాయిలో ప్రసవాలు జరిగినట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి తెలిపారు. అక్టోబర్ నెలలో గత రికార్డులను అధిగమిస్తు 278 ప్రసవాలు జరుగగా, వాటిలో 147 సాధారణ ప్రసవాలను చేసినట్లు తెలిపారు. అత్యవసర సమయంలో అర్ధరాత్రుళ్లు వచ్చిన గర్భిణీల్లో 67 మంది సాధారణ ప్రసవాలు జరగడం అభినందనీయమన్నారు. కాగా రికార్డు స్థాయిలో ప్రసవాలు చేసిన గైనిక్ విభాగం, వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. 2023 సంవత్సరంలో 275గా ఉన్న ప్రసవాల సంఖ్యను ఈ ఏడాది అక్టోబర్ నెలలో అధిగమించినట్లు తెలిపారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు...

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 12 : కేపీహెచ్‌బీ కాలనీ విద్యుత్ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపోతుందని ఏఈ విజయ్‌ప్రకాశ్ ఓ ప్రకటలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు సాయంత్రం 3 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ హెచ్ఐజీ పార్కు, 9వ ఫేజ్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, పోలీమేర ఏరియా, జలమండలి ఆఫీస్, మల్లారెడ్డి డీటీఆర్, కాలనీ 9వ ఫేజ్ ఎక్స్ రోడ్డు, మయుక హోటల్ ఏరియా, 9వ ఫేజ్ ఆటోస్టాండ్, మహిళ మండలి భవనం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

- బాలానగర్: ఏవోఎల్ ఫీడర్ పరిధిలోని హెచ్ఎంటీ సబ్ స్టేషన్, ఎంటీఆర్ ఫంక్షన్ హాల్, ఆర్ఆర్‌నగర్, ఏఎస్ఆర్ రెడ్డి కాంప్లెక్స్ గురుకులం, ఎలైట్, లలిత హాస్పిటల్, ఎస్ఎస్ఎస్ఆర్ ఎన్‌క్లేవ్, ఎస్వీ ఎంబీ ఆర్కేడ్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.
- చింతల్ ఫీడర్ పరిధిలోని హెచ్ఎంటీ మెయిన్‌రోడ్డు, సిటీ సర్కిల్, అయ్యప్ప స్వామి టెంపుల్, ద్వారకాపురి కాలనీ, సీఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదని తెలిపారు.
- జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట ఫీడర్ పరిధిలో జగద్గిరినగర్, బీరప్పనగర్, అంజయ్యనగర్, మైసమ్మనగర్, సోమయ్యనగర్‌లో ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాధాకిషన్‌రెడ్డి తెలిపారు.

ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న మహిళ మృతి...

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 12: ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న మహిళా మృతి చెందిన ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లమ్మబండ, శివమ్మ కాలనీకి చెందిన కావలి మల్లేశ్, బీరమ్మ(40) దంపతులు... రోడ్లపై ప్లాస్టిక్ బాటిల్స్, చిత్తుకాగితాలు, ఇనుపరాడ్‌లు ఏరుకుని.. వాటిని సమీపంలోని దుకాణాల్లో విక్రయిస్తూ... కేపీహెచ్‌బీ కాలనీ మెట్రో స్టేషన్ పక్కన రోడ్డు ఫుట్‌పాత్ నిద్రిస్తూ జీవిసున్నారు. రోజుమాదిరిగానే.. సోమవారం భార్యభర్తలిద్దరూ చెత్త ఏరుకుని, ఇద్దరు కలిసి మద్యం సేవించారు. రాత్రి పడుకునే ముందు ఆమె తలకు గాయమైంది. తెల్లారే సరికి.. బీరమ్మ చనిపోయింది. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమగ్ర కులగణన సర్వేను చందానగర్ సర్కిల్ పరిధిలోని చందానగర్ డివిజన్‌లో కొనసాగుతుంది. సిబ్బంది ఇంటింటికి వెళుతూ కుటుంబ వివరాలను సేకరిస్తున్నారు. – కొండాపూర్, నవంబర్ 12

రహదారి పనులు పరిశీలన

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్లపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మ చెరువు వద్ద జరుగుతున్న రహదారి విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రహదారి విస్తరణతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. – మియాపూర్

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

చింతల చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

దుండిగల్, నవంబర్ 12: మత్స్యకారుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ చింతల చెరువులో చేప పిల్లలను విడుదల చేసి మాట్లాడారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెరువుల్లో మురుగునీరు కలువకుండా ఎస్టీపీలను నిర్మించడం జరిగిందని.. దీంతో చేపలు మంచినీటి చెరువుల్లో లభ్యమవ్వడంతో పాటు పరిసరాలు మురుగుమయం కాకుండా ఆహ్లాదబరితంగా ఉందన్నారు. ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చాలనే డిమాండ్ ఇప్పటికే అసెంబ్లీలో చర్చించడం జరిగిందని అన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాల పెంపు, అభివృద్ధిలో తన తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందన్నారు. మత్స్యకారుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం కోటగుట్ట పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా షిఫరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నెరాజు, డైరెక్టర్లు కే.రాము, సత్యవతి, లక్ష్మణ్, జిల్లా మత్స్యశాఖ అధికారి కీర్తి, గాజులరామారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు యాదగిరి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దుర్గయ్య, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు విజయరాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వొకేట్ కమలాకర్, స్థానికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

కుత్బుల్లాపూర్, నవంబర్ 12: కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం జీడిమెట్లలోని దండముడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అందించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్–2 ప్రాంతానికి చెందిన శ్యామల కుటుంబానికి రూ.లక్ష, చింతల్ డివిజన్ చంద్రనగర్‌కు చెందిన సీహెచ్ చంద్రిక కుటుంబానికి రూ.1.50లక్షలు, సూరారం ప్రాంతానికి చెందిన డి.తేజస్విని కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందించారు.

కృత్రిమ మేధతో మెరుగైన అవకాశాలు

జగద్గిరిగుట్ట, నవంబర్ 12: పోటీ ప్రపంచంలో సాంకేతికత తప్పనిసరి అని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్‌లోని ఠాగూర్ హైస్కూల్‌లో ఆర్టిఫిషల్ ఇంటలీజెన్స్‌తో కూడిన కంప్యూటర్‌ల్యాబ్‌ను ప్రారంభించారు. జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ఇందిరారాణి, విద్యావేత్తలు శ్రీనివాస్, సుమన్, కరస్పాండెంట్ బండారు సాయికుమార్, శంకరయ్య, లక్ష్మినాథ్, నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దీన్‌దయాల్‌నగర్‌లో పర్యటిస్తున్న జడ్సీ అపూర్వ చౌహాన్, కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

ఫతేనగర్ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

బాలానగర్, నవంబర్ 12: ఫతేనగర్ డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచనున్నట్లు స్థానిక కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం దీన్‌దయాల్‌నగర్, అక్షయ ఎన్‌క్లేవ్, నాగార్జుననగర్‌కాలనీ, ఫతేనగర్ హిందుశ్మశాన వాటికలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీన్‌దయాల్‌నగర్‌లో సబ్‌లైన్ రోడ్లు వేయాలని కోరగా.. జడ్సీ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. సబ్‌లైన్ రోడ్లు వేయడం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఫతేనగర్ డివిజన్ ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ, డీఈ శంకర్, దీన్‌దయాల్‌నగర్ అధ్యక్షుడు కాపుల మహేందర్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, సతీశ్, సలావుద్దీన్, లక్ష్మణ్, సురేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాలా అభివృద్ధి పనులు పరిశీలన

అల్లాపూర్, నవంబర్ 12: రామారావునగర్‌లో కొనసాగుతున్న నాలా రిటైనింగ్ వాల్‌తో పాటు పైకప్పు నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ సబీహాబేగం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ.కోట్ల నిధుల వేచించి నాలా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. నాణ్యతాప్రమాణాలు పాటించి పనులను త్వరగతిన పూర్తి చేసి ప్రజలకు అందబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వీరారెడ్డి, వెంకటయ్య, జ్ఞానేశ్వర్, రామ్‌రెడ్డి, నరసింహ తిదితరులు పాల్గొన్నారు.

నాలా నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- మానిటరింగ్ అధికారి మయాంక్ మిట్టల్
- పలు ప్రాంతాల్లో పరిశీలన

యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలో డేటా సెంటర్ ఏర్పాటుకు భవనాన్ని పరిశీలిస్తున్న మయాంక్ మిట్టల్, జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్/మాదాపూర్, నవంబర్: శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా కొనసాగుతున్న సమగ్ర సర్వేను జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, జాతీయ బీసీ వెల్ఫేర్ చైర్మన్ కుమార స్వామితో కలిసి జోనల్ మానటరింగ్ అధికారి ఐఏఎస్ అధికారి మయాంక్ మిట్టల్ మంగళవారం పరిశీలించారు. జోన్‌లోని యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలోని మైత్రి విహార్‌లో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్‌ను పరిశీలించారు. ఆ కేంద్రంలోని వసతులపై ఆరా తీశారు. అనంతరం శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మై హోం భుజలో సర్వే తీరుపై రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ సాయినగర్, కాకతీయ హిల్స్ కాలనీల్లో ఎన్యుమరేటర్లు చేపడుతున్న ఇంటింటి సర్వేను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి సర్వే వివరాలను మానిటరింగ్ అధికారికి జడ్సీ వివరించారు. అనంతరం జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర సర్వేను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. వివరాలను అందించే విషయంలో ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల వివరాలను సేకరించి, నిర్ధారిత నమూనాలో పొందుపరచాలని మానిటరింగ్ జడ్సీ పేర్కొన్నారు. సర్వే సందర్భంగా ప్రజలు వివరాలు చెబితే సరిపోతుందని, ఎటువంటి జిరాక్సు ప్రతులను ఎన్యుమరేటర్లకు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పటిష్టంగా చేసేలా పర్యవేక్షకులు తగు పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ సర్వేను కొనసాగించాలన్నారు. ఈనెల 25 వరకు సర్వే కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి కోరారు. సర్వే పూర్తయిన వెంటనే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట డీసీలు ముకుందారెడ్డి, మోహన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యపై జేఎన్‌టీయూ వర్సిటీ అధికారులు, జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 12: కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, భగత్‌సింగ్‌నగర్–పేజ్1 కాలనీలలో డైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం కాలనీ 6వ ఫేజ్, భగత్‌సింగ్‌నగర్ కాలనీ ఫేజ్–1లలో డ్రైనేజీ సమస్యలను జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ఈఈ చంద్రశేఖర్‌లతో డ్రైనేజీ సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ పరిధిలోని కాలనీలో తరచుగా డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, దీనికం ప్రధానమైన కారణం... వర్సిటీకి చెందిన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడమేన్నారు. వర్సిటీ అధికారులు వెంటనే డ్రైనేజీ పైపులైన్‌లను బాగుచేయాలని, జలమండలి అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే వర్సిటీ బయటి కాలనీల్లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరిందేకు జలమండలి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీలు, బస్తీల్లో ప్రజా సమస్యలను పరిష్కరించేకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు ఉన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం: బండి రమేశ్

అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని పేదవారు అన్యారోగంతో వైద్యశాలలో చేరితే ప్రభుత్వ ఆర్థికసాయం చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ లక్ష్మయ్య, మనోజ్, నర్సింహయాదవ్, విశాల్, అరుణ్ తదితరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 12

టెక్ మహీంద్రా స్మార్ట్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ

బన్సీలాల్‌పేట్, నవంబర్ 12 : అప్సా, టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ కేంద్రంలో ఉచిత నైపుణ్య శిక్షణా కోర్సును ప్రారంభిస్తున్నామని స్మార్ట్ శిక్షణా కేంద్రం మేనేజర్ షేక్ మౌలా అన్నారు. బస్తీల్లో నివసించే పేద, మధ్య తరగతికి చెందిన పదవ తరగతి పాసై, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన 19 నుంచి 27 ఏండ్ల వయస్సు ఉన్న యువతీయువకులకు మూడు నెలల పాటు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీస్, టైపింగ్, ఇంటర్నెట్, రిటైల్ రంగాల్లో ఉచిత శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే నూతన బ్యాచ్‌లలో చేరడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఫోన్: 91549 90133, 84980 89786లలో సంప్రదించాలని ఆయ న కోరారు. గాంధీ దవాఖాన ఎదురుగా యాక్సిస్ బ్యాంక్ సమీపంలో ఎవర్‌గ్రీన్ కమ్యూనిటీ హాల్‌లో తమ శిక్షణా కేంద్రానికి నేరుగా వచ్చి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



ఉమామహేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు పూజలు

అచ్చంపేట ఉమామహేశ్వర దేవాలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం చారిత్రాత్మిక ఆలయంలో కార్తికమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేయగా.. వేదపండితులు ఆశీర్వచనం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తూముకుంట చైర్మన్ రాజేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 12

వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 12: కేపీహెచ్‌బీ కాలనీ సర్దార్‌పటేల్ నగర్‌లోని లక్ష్మీ గోదా దేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పవిత్రోత్సాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం విశ్వక్సేనారాధనం, పుణ్యహవాచనం, బుత్వీగ్వరణము, అజస్త్ర దీపారాదనం, మేదనిపూజ, అంకురార్పణం, వాస్తు శుద్ధి, అగ్నిప్రతిష్ఠాపనము, అదివాసత్రయం, త్రేతాగ్నిప్రణయనము, ప్రధాన కుంభావాహనం, అదివాసహోమము, హోత్రప్రశంసనము, శయనాధివాసము, పవిత్ర ప్రతిష్ఠ, తదుక్త హవనములు పూజలు జరిగాయి. నేడు విశ్వక్సేనారాధనం, పుణ్యహవాచనం, ఉత్సవ మూర్తులకు స్నపనము, పవిత్ర సమర్పనం, ధాత్రీ కల్యాణం పూజలుంటాయని తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పుచ్చకాయల యెహోషువాతో సమావేశంలో పాల్గొన్న పాస్టర్లు

నూతన నియామకం

దుండిగల్, నవంబర్ 12: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్(సీసీడబ్ల్యూఏ) అధ్యక్షుడిగా పుచ్చకాయల యెహోషువా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బాచుపల్లి, శ్రీసాయినగర్‌లోని సీజీఎం చర్చిలో క్రిస్టియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం నిర్వహించగా.. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. బాచుపల్లిలోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన పాస్టర్ పుచ్చకాయల యెహోషువా(జాషువా)ను అధ్యక్షుడిగా, ప్రధానకార్యదర్శిగా ఈ.మాధవ చారి, ఉపాధ్యక్షులుగా మార్కం డానియేల్, జాయింట్ సెక్రటరీగా దేవరాజు, కోశాధికారిగా కే.రమేశ్, నేహమయా, కార్యవర్గ సభ్యులుగా ఏ.శ్రీనివాస్, కే.విల్సన్ పీటర్ ఎన్నికయ్యారు. అదే విధంగా ముఖ్యసలహాదారులుగా పీ.జ్యోతిబాబు, పీ.డేవిడ్ నియమితులయ్యారు. కార్యక్రమంలో పాస్టర్లు జీవన్ ప్రకాశ్, ఆర్.యెహోషువా, జగదేకకుమార్, ఎం.జాషువా తదితరులతో పాటు సుమారు40మందికి పైగా పాస్టర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలను ఆదుకుంటున్నాం

సీఎం సహాయనిధి పథకం ద్వారా పేదలను ఆదుకుంటున్నట్లు పీఏసీ చైర్మన్ అరెక పూడి గాంధీ పేర్కొన్నారు. మాదాపూర్ డివిజన్ సాయినగర్‌కు చెందిన మోహన్ నాయక్‌కు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60వేల అర్థిక సాయం చెక్కును కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్‌తో కలిసి పీఏసీ చైర్మన్ గాంధీ మంగళవారం తన నివాసంలో అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత బాలింగ్ గౌతం గౌడ్ పాల్గొన్నారు.

– మియాపూర్, నవంబర్ 12

నూతన అసోసియేషన్‌కు పీఏసీ చైర్మన్ అభినందన

మియాపూర్, నవంబర్ 12: హఫీజ్‌పేట్ డివిజన్ ప్రకాశ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్ గాంధీని మంగళవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అసోసియేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. అనంతరం చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం గౌరవ అధ్యక్షుడు బాలింగ్ గౌతం గౌడ్, అధ్యక్షులు పవన్ గౌడ్, బెనర్జీ, శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్, రమేశ్ గౌడ్, నరేందర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజారామ్, ఆంజనేయులు యాదవ్, బాలరాజు, సాయిరెడ్డి, సింహాచలం, రమేశ్, వినోద్‌కుమార్, దేవేందర్, వైకుంఠరావు, భాస్కర్, శ్రీనివాస్, మల్లేశ్, రవి, సతీశ్, ఏవీరావు, శైలజ, లత, వీరస్వామి, రాము, శ్రీనివాసులు, జాలయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

ఎంబీఏ వన్‌టైం చాన్స్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ వన్‌టైం చాన్స్ సప్లమెంటరీ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్, నాన్ సీబీసీఎస్) వన్‌టైం చాన్స్ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చేనెల 11 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. వివరాలకు www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.